క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

దామెర: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ గుర్రం రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత



శాయంపేట: మండల కేంద్రానికి చెందిన జుంగ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిందం రవి, బాసని మార్కండేయ, మారెపల్లి బుజ్జన్న, వంగల పరమేశ్వర్, మారెపల్లి రాజు, మారెపల్లి కట్టయ్య, రాజేందర్, చిరంజీవి, వీరన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.

పరామర్శ



నడికూడ: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఓరగంటి రమేష్ కాలుకు గాయం అయింది. దాంతో అతడిని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, బీఆర్ఎస్ పార్టీ మండల మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార రంగాల్లో రాణించాలి

ధర్మసాగర్ (వేలేరు): నిరుద్యోగ యువత.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాల్లో రాణించి ఉన్నతులుగా రాణించాలని వేలేరు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఎస్ఎస్ కూల్ వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, ప్లాంట్ నిర్వాహకుడు గూడూరు సంపత్, పాస్టర్ యోహాన్, మేక రాజు, సలీంమాలిక్, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

ఐనవోలు: తాటిచెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని నందనం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం బుర్ర కొమురయ్య గీత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా కల్లు తీయడానికి శుక్రవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. దాంతో కాలుతో పాటు తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం కొమురయ్యను ఆస్పత్రికి తరలించారు.

సింగపురం ఇందిరను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ధర్మసాగర్: మండలంలోని దేవునూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరను నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిస్థితులను వివరించి, చేపట్టబోయే పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎండీ.పాషా, మాజీ సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీ కనకయ్య, నాయకులు రంజిత్, మొగిలి, రఘు, సమ్మయ్య, దేవయ్య, రాములు, మహేందర్, సాగర్, అనిల్, నరేష్, జాలిగపు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓరుగల్లు అంబేడ్కర్.. బొమ్మల కట్టయ్య

కాజీపేట రూరల్: ఒకవైపు రైల్వే ఉద్యోగం చేస్తూ మరోవైపు దళితులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఓరుగల్లు అంబేడ్కర్‌గా పేరుగాంచిన దివంగత బొమ్మల కట్టయ్య సేవలు శ్లాఘనీయమని రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రపు సుధాకర్‌రావు కొనియాడారు. నర్సింగరావు అధ్యక్షతన బొమ్మల కట్టయ్య ద్వితీయ వర్ధంతిని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ ఆవిర్భావం నుంచి ప్రతీపోరాటంలో తమతో కలిసి కట్టయ్య పనిచేశారని గుర్తుచేశారు. కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, డివిజన్, పిట్‌లైన్ల నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు మరువలేవని అన్నారు. కార్యక్రమంలో సారయ్య, రాజలింగం, మాధవరావు, రవికుమార్, ప్రదీప్, రావు, రవీందర్, శ్రీను బాబు, హెబ్బెజర్, కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్

కమలాపూర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో దేవాలయాలు గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని ఉప్పల్ గ్రామంలో సాంబమూర్తిస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన శివలింగ పునరావర్తన ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక, సీఎం కేసీఆర్ నేతృత్వంలో పురాతన ఆలయాలు గొప్పగా అభివృద్ధి చెందాయని కొనియాడారు. అంతకుముందు రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ సతీమణి శ్వేత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్‌లో మాజీ జెడ్పీటీసీ మారపెల్లి నవీన్‌కుమార్ మామ, రిటైర్డ్ హెచ్‌ఎం పుల్ల పాల్ బెంజిమెన్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్ దేవేందర్‌రావు, ఎంపీపీ రాణి శ్రీకాంత్, జెడ్పీటీసీ కల్యాణిలక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు, ఎంపీటీసీలు సంపత్‌రావు, అరుణకాంత్రి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజమౌళి, మాజీ సర్పంచ్ వాణిరావు, సీనియర్ నాయకులు స్వర్గం రవి, తిరుపతిరావు, రాంచందర్, ఉపేందర్, రఘు, వినయ్, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న వినోద్‌కుమార్, కౌశిక్‌రెడ్డి తదితరులు

సీఎం దృష్టికి తీసుకెళ్తా..

ఐనవోలు: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ విశిష్టతను సీఎం కేసీఆర్ కేసీఆర్‌కు వివరించి, అభివృద్ధికి సహకరిస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన వివాహ వేడుకకు వినోద్‌కుమార్ హాజరయ్యారు. ఐనవోలు సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్ ఆలయ విశిష్టత, అభివృద్ధి చేయాల్సిన పనులను వివరిస్తూ లిఖిత పూర్వకంగా వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పురాతన ఆలయానికి నూతన వన్నె తేవాలని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కోరారు. సానుకూలంగా స్పందించిన వినోద్‌కుమార్ ఆలయ అభివృద్ధిపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్, నాయకులు డబ్బా శ్రీనివాస్, సముద్రాల సమ్మయ్య, రాజు, రాజేష్ పాల్గొన్నారు.

నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య



సమావేశంలో మాట్లాడుతున్న చుక్కయ్య

ఎల్కతుర్తి: అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో అకాలంగా కురిసిన వడగళ్ల వానలకు జిల్లా వ్యాప్తంగా పంటలు దెబ్బతిని రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ఎకరానికి రూ.పదివేలు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ నేటి వరకు ఇవ్వలేదని, ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శనిగరం రాజన్న, బడే సాబ్, అంబాల మొగిళి, కమలమ్మ, వీరక్క తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పరకాల: సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీరెల్లి శంకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికుల సమస్యలు – పరిష్కారం కోసం చేపట్టాల్సిన ఐక్య పోరాటాలపై పరకాల ఆర్టీసీ డిపో గేట్ ముందు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ 2017వ సంవత్సరం నుంచి పేస్కేల్ అమలు చేయకపోవడంతో పాటు కార్మికులపై పెరిగిన పనిభారం వంటి అనేక సమస్యల పరిష్కారానికి కార్మికులంతా పోరాటం చేయాలని చెప్పారు. లేకపోతే ఆర్టీసీ కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొచ్చు మోహన్, ఎస్ఆర్ ప్రసాద్, బి.మహేందర్ పాల్గొన్నారు.

సీఎం కప్ -2023 క్రీడాపోటీలకు ఆహ్వానం

పరకాల: ఈనెల 16న నిర్వహించనున్న సీఎం కప్ -2023 క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులంతా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, పరుగు పందె పోటీల్లో పాల్గొనే 15 – 35 వయస్సు గల యువతీ, యువకులు ఈనెల 15వ తేదీన మధ్యాహ్నం 2గంటలలోపు ఎంపీడీఓ కార్యాలయంలో తమ టీమ్‌ల పేర్లు అందజేయాలని సూచించారు. క్రీడాకారులు తప్పకుండా తమ ఆధార్ కార్డును తీసుకురావాలని పేర్కొన్నారు. ఒక్కో గ్రామం నుంచి ఒక టీమ్ మాత్రమే పాల్గొనాలని తెలిపారు.

సీఎం కప్ –2023 నిర్వహణపై సమీక్ష

శాయంపేట: మండల కేంద్రంలో ఈనెల 15నుంచి 17వరకు మండల స్థాయి క్రీడాపోటీలు సీఎం కప్ -2023 నిర్వహణపై అధికారులతో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 15న క్రీడాపోటీల ప్రారంభోత్సవం రోజున వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎస్సై వీరభద్రరావు, ఎంఈఓ రమాదేవి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న తిరుపతిరెడ్డి

కర్ణాటకలో డాక్టర్ రామకృష్ణ దంపతులకు సన్మానం

హన్మకొండ చౌరస్తా: కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో భాగంగా కుడిచి నియోజకవర్గానికి ఏఐసీసీ నియమించిన అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ – షాలిని దంపతులను అక్కడి నాయకులు శుక్రవారం సన్మానించారు. నియోజకవర్గ ప్రచారంలో ఎంతో తోడ్పాటునిస్తూ అంకిత భావంతో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రయోజనాలను చేరవేయడంలో రామకృష్ణ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కుడిచి నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు బుర్ర రాములు యాదిసభ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎకనావిక్స్ విభాగం ప్రొఫెసర్, మానవ హక్కుల నేత దివంగత బుర్ర రాములు వర్ధంతి యాదిసభను ఈనెల 14న యూనివర్సిటీలో నిర్వహించబోతున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్ కోరారు. కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుర్ర రాములు తన తుది శ్వాసవరకు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ వరంగల్ నగర అధ్యక్షుడు రంజిత్, బాధ్యులు సందీప్, రాజు, వంశీ, ముఖేష్ పాల్గొన్నారు.

కార్డన్‌సెర్చ్ నిర్వహించాలి

రామన్నపేట: ఉగ్రవాద మూలాలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల కోసం వరంగల్ నగరంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు ఏసీపీ బోనాల కిషన్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేత కుసుమ సతీష్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇటీవల ఉగ్రవాదుల ఏరివేత హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, మల్లేశ్, నాయకులు రత్నం సతీష్‌షా, బాకం హరిశంకర్, రచినేష్, ప్రసాద్, మైదం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని యాప్‌లతో జాగ్రత్త

కాజీపేట: గుర్తింపు లేని యాప్‌ల వలలో చిక్కుకోవద్దని కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నానాటికి సైబర్ నేరగాళ్లు నూతన తరహాలో మోసాలకు పాల్పడుతున్న విషయాలను ప్రజలు గమనించాలని చెప్పారు. కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేయడానికి కొత్త యాప్‌లను తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ఖిలా వరంగల్: రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఖిలా వరంగల్ మండల పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్, స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. వరంగల్ 17వ డివిజన్ వసంతాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో దామోదర్, కుమార్, పోచన స్వామి, యాదగిరి, సురేష్, జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలి

ఎల్కతుర్తి: ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకొని నివాసముంటున్న నిరుపేదలకు వెంటనే ఇళ్ల పట్టాలు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గుడిసెవాసులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలోని 294 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన నిరుపేదలకు జీఓ నంబర్ 58, 89 ప్రకారం ఇళ్ల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సుందరయ్య కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ నెహ్రూకు అందజేశారు.



నెహ్రూకు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, సభ్యులు సురేందర్, శనిగరపు రాజయ్య, యాదగిరి, అరుణ, వీణవంక రమేష్‌చారి, గుడిసెవాసులు పాల్గొన్నారు.

నిరుపేదలకు 'సీఎంఆర్‌ఎఫ్' వరం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

ఐనవోలు: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ పథకం వరంగా మారిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. మండలంలోని ముల్కలగూడెం గ్రామానికి చెందిన జక్కుల రవికుమార్‌కు రూ.లక్ష విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కును హనుమకొండలోని తన స్వగృహంలో బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధుల చికిత్సకు సీఎంఆర్ఎస్‌తో పేదలను ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, నాయకులు సింగారపు రాజు, లక్ష్మణ్, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయోజకులు కావాలి

దామెర: విద్యార్థులు పట్టుదలతో చదివి ప్రయోజకులు కావాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలోని డిస్నీల్యాండ్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పదవతరగతి పరీక్ష ఫలితాల్లో 10జీపీఏ పాయింట్లు సాధించారు. కాగా, వారిని ఎమ్మెల్యే తన నివాసంలో శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్లు రాకేష్‌భాను, దినేష్‌చందర్, తదితరులు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

వాటర్ ప్లాంట్ ప్రారంభం

పరకాల: పరకాల పట్టణంలోని మాదారం కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐజేల్ వాటర్ ప్లాంట్‌ను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, ప్లాంట్ నిర్వాహకుడు జి.సుదర్శన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సింగరాజుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శంకర్

దామెర: మండలంలోని సింగరాజుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కాగితాల శంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి ధాన్యం గింజ వరకూ కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వమే మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎండీ.జాకీర్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, దళిత బంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, ఏపీఎం డాక్టర్ రఘూన్సీ, నాయకులు సత్యనారాయణ, శ్రీను, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏవీవీ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి

రామన్నపేట: ఏవీవీ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తానని శాసన మండలి ఉపాధ్యక్షుడు బండా ప్రకాశ్ అన్నారు. ఏవీవీ యాజమాన్య పూర్వ విద్యార్థి, సంఘం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధర్యంలో బండా ప్రకాశ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చందా కాంతయ్య స్థాపించిన ఏవీవీ, సీకేఎం విద్యాసంస్థలు ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఏవీవీ సంఘం లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ, పూర్వ విద్యార్థి వేద ప్రకాశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు, వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ప్రభుత్వ కళాశాలల్లో చేరండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

విద్యారణ్యపురి: ఇంటర్ విద్య గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరండి అనే కరపత్రాన్ని హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆవిష్కరించారు. హనుమకొండలోని స్వగృహంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుగా ఉన్న ప్రభుత్వ విద్యను గుణాత్మకంగా అమలుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 1400 గురుకుల కళాశాలల్లో గుణాత్మక విద్య ఉచితంగా అందుబాటులోకి వచ్చిందని వివరించారు. అధ్యాపకులు నిబద్ధతతో విద్యార్థులకు హృదయం అంకితం చేసేలా బోధిస్తూ శ్రమిస్తే ప్రభుత్వ సంస్థలు వర్ధిల్లుతాయని చెప్పారు.

చిన్నారి వైద్య చికిత్సకు తోడ్పాటునందిస్తా



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న చీఫ్ విప్

కాజీపేట: చిన్నారి యశస్వికి మెరుగైన వైద్య సహాయం అందేలా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీకి చెందిన సర్వేష్ దంపతులు శుక్రవారం చీఫ్ విప్‌ను కలిసి చిన్నారికి సరైన వైద్యం అందక పడుతున్న బాధను వివరించారు. యశ్వసి ఆరోగ్య పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్.. వెంటనే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేలా చూస్తానన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అప్పటి గురువులతో పూర్వ విద్యార్థులు

కమలాపూర్: కమలాపూర్ మండలంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1993–94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నాటి మధుర జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు. యోగా క్షేమాలను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. అనంతరం, నాటి గురువులను సన్మానించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు

కేయూ క్యాంపస్: లైబ్రరీలో సిబ్బంది రక్షణ చర్యలు తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ షమిత కోరారు. అగ్నిప్రమాద సంఘటనలను జరిగినప్పుడు తీసుకోవాల్సిన అగ్నిమాపక చర్యలపై కేయూ సెంట్రల్ లైబ్రరీలో ఉద్యోగులకు విషయ నిపుణులతో శుక్రవారం అవగాహన కల్పించారు. లైబ్రరీలో ఏర్పాటుచేసిన నూతన ఫైర్ ఫైటింగ్ పరికరాలను ఎలా వాడుకోవాలి అనే విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్జెంట్ ప్రొఫెసర్ అంజయ్య, లైబ్రరీ ఇన్‌చార్జ్ డాక్టర్ సుజాత, లైబ్రరీ అసిస్టెంట్ జువేర్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.